**1984 ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన రచన**

# రక్తాక్షి 84!!

వి. వెంకటేశ్వరరావు




పార్కు లోపలనుంచి బయటికొచ్చారు ప్రకాష్, కిరణ్. "నాకు బజారులో పని ఉన్నది. నేను వెళ్తాను. రేపు ఉదయం కలుద్దాం!" అన్నాడు ప్రకాష్. "ఏమిటో ఆ పని? డబ్బుకోసం కాదుకదా?" అడిగాడు కిరణ్.

"కరెక్టుగా ఊహించావు. రమేష్ దగ్గరకు వెళ్ళి డబ్బు తేవాలి."

"ఎంత?" ప్రశ్నించాడు కిరణ్.

"రెండు వందలు" చెప్పాడు ప్రకాష్. "ఎందుకు?" - "ఇంటి ఖర్చులకు" - "అప్పుచేస్తున్నావా?" - "లేదు - రమేష్ తమ్ముళ్ళిద్దరికీ నేనే ట్యూషన్ చెప్తున్నాను. రెండు నెలల నుంచి జీతం తీసుకోలేదు."

"ప్రకాష్! నీకు అనేకమార్లు చెప్పాను. అయినా నువ్వు వినిపించుకోవు: అవసరాలకు స్నేహితుడిగా నా దగ్గర డబ్బు తీసుకోకూడదా?"

"మన మధ్య ఇలాంటి సంభాషణ నాకు నచ్చదు. అయినా దానం పుచ్చుకోవడానికి నా అభిమానం అంగీకరించదు. మన స్నేహాన్ని డబ్బుతో ముడివేయడం నాకిష్టం లేదు." ప్రకాష్‌నుంచి ఇలాంటి సమాధానం కిరణ్‌కేమీ కొత్తకాదు.

"ఓ. కే ప్రకాష్! గుడ్ నైట్..." చకచక అంగలువేస్తూ వెళ్ళిపోయాడు కిరణ్. రమేష్ దగ్గరకు బయల్దేరాడు ప్రకాష్.

పరిష్కారమేలేని సమస్యలు ఎన్నో.... జీవితమే సమస్యలమయం.... జీవితమంతా సమస్యల భయం....ఎలా వీటితో వేగడం. ఎలా వీటిని వదుల్చుకోవడం? తల విది

## ఏమని చెప్పాలి?

ప్రకృతిలో ఓ కృతిలా కలవాలని ఆశ
కాని ఏ విధంగా కలవాలని ఆలోచన
హృదయాన్ని పులకింపజేసే చిరుగాలిలా నా
మదిని మైమరపించే మధురగీతిలానా
అస్తమిస్తున్న సూర్యకిరణంలో ఓ
కిరణంలానా
ఆహ్లాదంగా పయనిస్తున్న పక్షులలో
ఓ పక్షిలానా
గలగల పారే సెలయేరులో ఓ నీటి
బిందువులానా
మదికి అందని నా భావనను ఎలా చెప్పాలి
ఏమని చెప్పాలి—

—డి. సుధారాణి

ల్చాడు అసహనంగా. ఆలోచిస్తూనే ఇంటికి చేరాడు రమేష్. వాకిట్లోనే చిరునవ్వుతో స్వాగతంపలికింది రమేష్ చెల్లెలు మంజుల. ఆ చిరునవ్వుల చిలకరింపుకు పులకించే స్థితిలో లేడు ప్రకాష్. తప్పుకుని లోపలకు నడిచాడు.

తన గదిలోకూర్చుని ఏదో వ్రాసుకుంటు న్నాడు రమేష్. అడుగుల సవ్వడి విని తలెత్తి ప్రకాష్‌వంక చూశాడు. "హలో ప్రకాష్! ఉదయమే కాకుండా రాత్రిళ్ళు కూడా మావాళ్ళకు ట్యూషన్ చెప్తున్నావా?"

"లేదు—నేనందుకు రాలేదు. నీదగ్గర డబ్బు తీసుకుందామని వచ్చాను."

"ఎంత కావాలి" అన్నాడు రమేష్.

"ప్రస్తుతం ఒక వంద అయితే సరిపో తుంది. నీ దగ్గర ఉంటే మరో వంద కూడా ఇస్తే బాగుంటుంది."

"జీతం ఇవ్వాలి కదా! హెచ్చు తగ్గులు తర్వాత లెక్కించుకోవచ్చు— ఇవిగో రెండు వందలు తీసుకో." నోట్లు అందిస్తూ అన్నాడు రమేష్.

"థాంక్స్ రమేష్! గుడ్‌నైట్...." లేచి బయటకు వస్తుంటే గడియారం తొమ్మిది గంటలు కొట్టింది.

పావుగంటలో ఇంటికి వెళ్ళిపోవచ్చు- నడక వేగం పెంచుతూ అనుకున్నాడు ప్రకాష్. వీధి మలుపు తిరుగుతుంటే ఎవరో వెనకగా వచ్చి పట్టుకున్నట్లనిపించి. వెను కకు తిరిగి చూడబోయాడు. ముక్కు దగ్గర ఏదో అదిమి పట్టినట్లు గ్రహించాడు.... మెల్లిగా తల ప్రక్కకు వాల్చేశాడు. అచే తనుడైన ప్రకాష్‌ను భుజం మీద కెత్తుకుని ముందుకు నడిచిందో ఆకారం!

* * *

"అత్తయ్యా... ప్రకాష్‌ను పిలువ్!" విరిగిపోయిన కుర్చీలో జాగ్రత్తగా ఒదిగి కూర్చుంటూ అన్నాడు కిరణ్. "వాడు ఇంటికి రాలేదు. రెండో ఆట సినిమాకెళ్ళి మీ ఇంట్లోనే పడుకున్నాడనుకున్నాను. మీ ఇంటికి రాలేదా?" ఆందోళనగా ప్రశ్నించింది ప్రకాష్ తల్లి సుందరమ్మ.

"రాత్రి రమేష్ దగ్గరకు వెళ్తానని నాతో చెప్పాడు.ఇంటికి ఎందుకని రాలేదు? ఇంటికి రానని నాతో చెప్పలేదే! ఎక్కడకు వెళ్ళుంటాడు?" తనలో తనే అనుకున్న ట్లుగా అన్నాడు కిరణ్."ఎక్కడ ఉన్నాడో నువ్వే విచారించుబాబూ; నాకేదో భయంగా ఉన్నది-" ప్రాధేయపడుతున్నట్లుగా అన్నది ఆమె. "అలాగే! వాడెక్కడికె ళ్ళిందీ నేను కనుక్కొస్తాను. మీరు భయ పడవద్దు!" ఆమెకు ధైర్యం చెప్పి బయ ల్దేరాడు కిరణ్.

తన దగ్గర డబ్బు తీసుకుని వెంటనే వెళ్ళిపోయాడని చెప్పాడు రమేష్. తనకు తెలిసిన ప్రకాష్ స్నేహితుల దగ్గరకెళ్ళి అడిగాడు కిరణ్. వాెవరూ ప్రకాష్‌గురించి తెలియదన్నారు. కిరణ్‌లో కూడా భయం తొంగి చూసింది. మధ్యాహ్నం వరకూ తిరిగి. ఇంటికి వచ్చాడు.

"బాబూ! పోలీసులకు చెప్పి వెతికించు.. నా కొడుకుని నాకప్పగించు...." పెద్దగా ఏడుస్తూ బతిమిలాడింది సుందరమ్మ."ఈ రాత్రికూడా వాడు రాకపోతే అలాగే పోలీ సులకు రిపోర్టు ఇద్దాం... ఈలోగా నేను ప్రయత్నిస్తాను" కిరణ్ ఆమెకు నచ్చ చెప్పాడు.

మరికొంత మందిని వాకబు చేశాడు. ప్రకాష్ జాడ తెలియలేదు. రాత్రి పది గంటల వరకూతిరిగి అలసిపోయాడుకిరణ్. 'ఇంటిక వచ్చాడేమో' అనుకుంటూ ఇంటికి బయల్దేరాడు. దారిలో అటూ, ఇటూ చూస్తూ నడుస్తున్నాడు. పార్కును దాటి వస్తు న్నాడు... ఆ ప్రాంతమంతా దాదాపు నిర్మానుష్యంగా వున్నది .... నడుస్తున్న కిరణ్ కాళ్ళు ఆగిపోయాయి .... కళ్ళు వింతగా ఆ దృశ్యాన్ని చూస్తున్నాయి ... నల్లని ఆకారం ఒకటి భుజంపైన ఒకస్త్రీని మోసుకుంటూ ప్రక్కసందులోకి వెళ్ళింది. తేరుకునేలోగానె ప్రక్కసందులోనుంచి కారు కదిలి వెళ్ళిపోయిన శబ్దం వినిపిం చింది.... ఆ సందులోకి వెళ్ళి చూశాడు. ఏమీ కనబడలేదు. ఆలోచిస్తూనే ఇంటికి చేరాడు. ప్రకాష్‌కోసం ఏడుస్తూ కూర్చుని వున్న సుందరమ్మత్తను దూరంనుంచే చూశాడు.


* * *

"ప్రకాష్ జాడేమైనా తెలిసిందా?" వరండాలోకి అడుగుపెట్టిన కిరణ్‌ను ప్రశ్నిం చాడు ఆచారి. "ఇంతవరకూ తెలియలేదు ఏం చేయాలో పాలుపోవడం లేదు" మెల్లగా అన్నాడు కిరణ్. "నువ్ తిరిగావా ప్రకాష్ కోసం?"

"నిన్న రోజంతా స్వయంగా నేనే తిరిగాను. ఈ రోజు పోలీసుల సహాయం అడుగుదామనుకుంటున్నాను."

"ఈ రోజు నేను కూడా వస్తాను నీకు తోడుగా" వీధిలోకి చూస్తూ అన్నాడు ఆచారి.

ఆచారికెందుకో ప్రకాష్, కిరణ్‌లపైన చాలా అభిమానం ఉన్నది. అతనికి బాగా దగ్గరవాళ్ళు వారిద్దరే! బంధుత్వం లేకపోయినా స్వంత మనిషిలా ప్రవర్తిస్తాడు ఆచారి. వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుంది. ముందూ వెనుకా ఎవరూ లేనివాడు. ఏ ఉద్యోగమూ చేసే అవసరం లేదు.... పూజలూ పునస్కారాలతో ప్రొద్దు వెళ్ళ బుచ్చుతుంటాడు. అతని స్వభావం ఎవరికీ అర్థం కాదు.



గత రాత్రి తను చూసిన దృశ్యాన్ని వివరించాడు కిరణ్. చాలాసేపు ఆలోచించాడు ఆచారి. "కిరణ్ బాబూ! నీ మనసు ప్రకాష్‌కేదో కీడుశంకిస్తున్నది. మనసులోని ఆలోచన కళ్ళకు కనిపించింది. లేకుంటే ఏదన్నా గాలిచేష్ట కావాలి ..." ఇంకా ఏదో చెప్పబోయాడు. "నో...నో... అది భ్రమ కాదు. నేను చూసింది యదార్థ సంఘటనే! నువ్వన్నట్టు గాలి చేష్టకాదు—" గట్టిగా చెప్పాడు కిరణ్.

ఉదయం పదిగంటల సమయంలో పోలీస్ రిపోర్టు ఇచ్చాడు కిరణ్. ఆచారి కూడా ప్రక్కనే వున్నాడు. పోలీసుల యక్ష ప్రశ్నలతో విసిగిపోయాడు కిరణ్. రాత్రి దృశ్యాన్ని చెప్పాలంటే అతనికేమాత్రమూ ఓపిక లేకపోయింది. 'అది కూడా చెప్తే ఇంకెంత విసిగిస్తారో' అనుకుని ఆ ప్రయత్నం చేయలేదు.

* * *

"కిరణ్! నగర శివార్లలో ఎవరో ఒక స్వామీజీ వచ్చివున్నారట.ఆయన దర్శనం చేసుకుంటే కష్టాలు దూరమవుతాయనీ. ఆయనేదో తాయెత్తు ఇస్తారనీ. దాని మహత్తు వలన కోరిన కోరిక తీరుతుందనీ. ఇంకా ఏవేవో ఆయన గురించి చాలా చెప్పాడు ప్రకాష్. ఒకవేళ అక్కడకేమన్నా వెళ్ళాడేమో!" తన ఆలోచనను కిరణ్ ముందుంచాడు రమేష్. కిరణ్‌కుకూడా అది నిజమేననిపించింది. వెంటనే ఆ స్వామీజీ వద్దకు బయల్దేరాడు.

స్వామీజీ దగ్గర జనం చాలా మంది ఉన్నారు కానీ ప్రకాష్ ఆచూకీ తెలియలేదు. నిరాశతో వెను తిరిగాడు కిరణ్. "ఏం

## జీవన ప్రతిబింబం

నీవు నా జీవితంలో
సుమ సౌరభాల గుబాళింపుతో
స్నేహ మాధుర్య సువాసనలతో
'ప్రేమ'ని కూడా దాటి
'పెళ్ళి'గా మార్చావు!
అప్పుడే ప్రారంభమయ్యాయి
నా జీవిత సాగరానికి
కష్టాల సుడిగుండాలు!
నీ పంతాలు. పట్టింపులు
సాధింపులు. వేధింపులు
పిల్లల రణగొణ ధ్వనుల
రాగాలాపన!
అనారోగ్య ప్రభంజనాలు!
అందుకే—
ఓనాటి నా కలల ఊర్వశివైన నీవు
నేడు అయ్యావు నిరాశల
ప్రతిరూపానివి!

—'వెన్నెల'

కిరణ్ బాబూ! నేననుకున్నది నిజమే నన్నమాట. నువ్వు దాన్ని గాలిచేష్టగా అంగీకరించినందుకు చాలా సంతోషం...స్వామీజీ చేత తాయెత్తు కట్టించుకోవాలనివచ్చినందుకు మరీసంతోషం....ఇంతకీ స్వామీజీదర్శనం బాగా జరిగిందా!" ఆచారి మాటలకు నవ్వాలో. ఏడవాలో అర్థంకాలేదు కిరణ్‌కి! తను వచ్చిన కారణం వివరించాడు ఆచారికి.


"నేను కూడా అదే పనిమీద వచ్చాను. నీకు చెప్తే అంగీకరించవని నీకు తెలియజేయకుండా వచ్చాను. వచ్చి రెండు గంటలైనా స్వామీజీ దర్శనం కాలేదు.ఎలాగైనా స్వామీజీని దర్శించి మనవాడి జాడ తెలుసుకోవాలి"

"సరే. నేనిక్కడేఉంటాను. నువ్వెళ్ళి తెలుసుకునిరా!" ఆచారిని పంపించి. ఒక ప్రక్కగా కూర్చున్నాడు కిరణ్.

"మనవాడికి ప్రమాదమేమీ లేదట-కొద్ది కాలంలోనే మన దగ్గరకొస్తాడట.. ఇదుగో. స్వామీజీ మంత్రించి ఈ తాయెత్తునిచ్చారు" ఉత్సాహంగా తాయెత్తును చూపించాడు ఆచారి. ఆ తాయెత్తుని ఎవరికి కట్టాలో అర్థం కాలేదు కిరణ్‌కి!

నగరంలోకి వచ్చి. పోలీస్ స్టేషను కెళ్ళారు ఆచారి. కిరణ్. ప్రకాష్ గురించి వారికేమీ తెలియలేదన్న వార్త తెలుసుకునేసరికి రాత్రి తొమ్మిదిన్నర అయింది. "కిరణ్ బాబూ! ఇక నువ్వు మీ ఇంటికెళ్ళు. ఈ రెండురోజులూ నువ్వు ఇంటి దగ్గర అసలు వున్నట్లులేదు మీ వాళ్ళు నీగురించి కంగారుపడగలరు. రేపు ఉదయం నుంచీ మళ్ళీ తిరగొచ్చు" ఆచారి మాటలు నిజమేననిపించింది కిరణ్‌కి. బాగా అలసట అనిపించింది ఈ వెతుకులాటతో.

ఇద్దరూ ఇళ్ళకు బయల్దేరారు.... "రిక్షా ఎక్కుదామా?" ఆచారి అన్నాడు."వద్దు.... నడిచేవెళ్దాం ..అలా అయితే నాలుగువైపులా కలయచూడొచ్చు" కిరణ్ చెప్పినదానికి అంగీకరించాడు ఆచారి. ఆచారి చెప్పే మాటలు వింటూనే చుట్టూచూస్తూ నడుస్తున్నాడు కిరణ్. అదుగో అటుచూడు.... ఆచారి భుజంపై తట్టాడు కిరణ్.... అటుచూసిన ఆచారి నోటమాట రాలేదు.... "ష్! శబ్దం చేయకు. ఇలా ఈ ప్రక్కన నిలబడి చూద్దాం." ఆచారిని పట్టుకుని చీకట్లోకి వెళ్ళి నిలబడ్డాడు కిరణ్. ఒక నల్లని ఆకారం వేగంగా వారివైపుకొచ్చింది భుజంపైనఒక మనిషిని మోస్తూ! ఊపిరిబిగించి చూస్తున్నారు ఆచారి. కిరణ్. ఆ ఆకారం వారిని సమీపించింది చూస్తుండగానే మలుపు తిరిగింది. కిరణ్ వెంబడించడానికి వెళ్ళబోతుంటే ఆచారి బలవంతంగా ఆపాడు. వదుల్చుకుని వెళ్ళేసరికి కారు బయల్దేరిన శబ్దం వినిపించింది ... దూరాన ఎర్రని వెలుగు కనిపించింది.... "మరోసారి మిస్సయింది" ఆచారి దగ్గర



## పాఠకులకు చర్చావేదిక

# "వాస్తు"లో వాస్తవం ఎంత?

నివాస గృహాలవంటి నిర్మాణాల విషయంలో కొందరికి కొన్ని నమ్మకాలుంటాయి. ఒక నిర్దిష్ట స్థలంలో ఇల్లు కట్టేటప్పుడు ఆ స్థలంలో ఫలానాచోట మాత్రమే నుయ్యి తవ్వాలని. ఫలానాచోట మాత్రమే పొయ్యి పెట్టాలని. ఇంకా....ఇంటి ముఖద్వారం ఫలానా దిశకే వుండాలని. అలా వుంటేనే శుభప్రదమని. లేకుంటే అరిష్టమని .. కొందరు భావిస్తారు. ఇటువంటి నమ్మకాలను తు.చ తప్పకుండా పాటించి నిర్మించే గృహాలను "వాస్తు" ప్రకారం నిర్మించిన వాటిగా పరిగణిస్తారు.

## అయితే ఈ 'వాస్తు' అనేది అసలు ఒక "శాస్త్రమా?" లేక అది 'రాశిఫలాలు' మాదిరిగా కేవలం ఒక నమ్మిక మాత్రమేనా?

విజ్ఞాన శాస్త్రం అత్యద్భుతంగా పురోగమిస్తున్న ప్రస్తుత కాలంలో. తరతరాలుగా పలువురిలో కొనసాగుతూ వస్తున్న పలురకాల విశ్వాసాలు కేవలం "మూఢ విశ్వాసాలు"గా వీగిపోతున్న తరుణంలో. నిర్మాణ రంగానికి సంబంధించి సివిల్ ఇంజనీరింగ్ అత్యున్నత ప్రమాణాల నందుకున్న దశలో- 'వాస్తు' విషయంలోగల నమ్మిక వాస్తవమేనని రుజువు చేయడం సాధ్యమా ? ఆసక్తికరము. అత్యంత ప్రయోజనకరము అయిన ఈ అంశంపై ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చర్చావేదికను ప్రారంభిస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పాఠకులు- ప్రత్యేకించి 'వాస్తు పండితులు', 'సివిల్ ఇంజనీర్లు', 'ఆర్కిటెక్ట్స్' వైజ్ఞానికులు ఈ చర్చలో పాల్గొని. శాస్త్రీయ దృక్పథంతో చర్చను నడిపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. చర్చలో పాల్గొనేవారు తమ తమ వ్యాసాలను "వాస్తులో వాస్తవం ఎంత?" (చర్చావేదిక). C/o ఎడిటర్. ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక. పి బి. నంబర్: 712. విజయవాడ-10 చిరునామాకు పంపించవలసిందిగా కోరుతున్నాము.

—ఎడిటర్

కొచ్చి అన్నాడు కిరణ్. ఆచారి కళ్ళు మూసుకుని ఆంజనేయ దండకం బిగ్గరగా చదువుతున్నాడు కిరణ్ కుదుపులతో కళ్ళు తెరిచి "రక్తాక్షి మాయమైపోయిందా?" బలహీన స్వరంతో అడిగాడు. విపరీతంగా భయపడుతున్నాడు.... వళ్ళంతా చెమటతో తడిసిపోయింది నిలువెల్లా వణుకుతున్న అతణ్ణి చూస్తుంటే కిరణ్‌కు జాలి వేసింది. "రక్తాక్షి వెళ్ళిపోయిందా?" కంపిత స్వరంతో తిరిగి ప్రశ్నించాడు. "నువ్వనేదేమిటో నాకర్థం కావడం లేదు.... వెళ్ళిపోయింది ఎవరో భుజాలమీద మోస్తున్న ముసుగు మనిషి...."

"కాదు.... శవాన్ని తీసుకెళ్తున్న రక్తాక్షి...." గొణిగినట్లుగా అన్నాడు ఆచారి. "రక్తాక్షి .... అంటే?"

"అదిఒక రకమైన భయంకర పిశాచం. కేవలం తన ఎర్రని కళ్ళతోనే మనుష్యలను శవాలుగా మార్చేస్తుంది. స్మశానానికి తీసుకువెళ్ళి ఆ శవాలను పీక్కుతింటుంది!"

"చూడు ఆచారీ! ఇరవై నాలుగ్గంటలూ జపాలు, తపాలతో నీకెప్పుడూ ఇలాంటి ఆలోచనలే... అయినా ఇప్పటికే నీలాంటి చాదస్తులంతా దయ్యాలు. భూతాలతో భయపడి చస్తుంటే. ఇప్పుడు నువ్వు 'రక్తాక్షి' అని కొత్తభయాన్ని తెచ్చిపెట్టుకుంటావెందుకు?"

ఇదేమీ కొత్తదికాదు ఒక్కో భూతానికి ఒక్కో అవయవంలో శక్తి ఉంటుంది... దీనికి కళ్ళల్లో ఉన్నది. ఎంత ఎముకో నువ్వు చూడలేదు.... చూస్తే ఇలా మాట్లాడవు.... నేను ఆంజనేయ భక్తుణ్ణవడం వలన దాని కళ్ళల్లోకి చూసినా నాకేమీ కాలేదు...."

"అబ్బబ్బ ... ఆచారీ నాకు మరీ పిచ్చెక్కించేట్లున్నావు.... దయ్యం కాదు. భూతం కాదు ... ఆ ముసుగు మనిషి వెనుకభాగాన 84 అని వ్రాసిఉన్నది. బహుశా అది వాడి కోడ్ నంబర్ కాబోలు! గత రాత్రి కూడా ఇదే దృశ్యం నా కంట పడింది ఇలా ఒక్కొక్కళ్ళనీ ఎక్కడికి తీసుకెళ్ళి ఏం చేస్తున్నాడో?"

*　*　*

"ఇదుగో ఆచారీ! పేపరు చూడు. ఏం వ్రాశారో!" ఆచారికి పేపరు అందించాడు కిరణ్ "యువకులు మాయం. నగరంలో గత రెండు రోజులనుంచి సుమారు 60 మంది యువకులు మాయమైనారు. ఇరువురు యువతులు కూడా మాయమైనారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు... "

"అంటే ముసుగు మనిషి తీసుకెళుతున్నది ఈ బాపతన్నమాట .... ప్రకాష్‌నుకూడా వీడే మాయంచేసి వుంటాడు .... పోలీసులకు ఈ విషయం తెలియజేయాలి" అంటూ బయటకు వెళ్ళాడు కిరణ్.

*　*　*

వేగంగా అంగలేస్తూ వస్తున్నాడు ముసుగుమనిషి భుజంమీద బరువుతో! రహస్యంగా వెంబడిస్తున్నారు ఆచారి. రమేష్. కిరణ్. "రమేష్! జాగ్రత్త.... చెప్పింది గుర్తుంచుకో.... దగ్గరకొచ్చేస్తున్నాడు."

రెండు నిముషాల తరువాత ముసుగు మనిషి కారుదగ్గరకొచ్చి. బ్యాక్‌డోర్ తెరిచి. భుజంమీది మనిషిని సీటుమీద పడుకోబెట్టాడు. "త్వరగా పోనియ్" అంటూ డోర్ లాక్ చేశాడు.

*　*　*

"శభాష్. 84! పోలీసులు అంగుళం. అంగుళం మేర కాపలా వున్నా నువ్వు సాధించుకొస్తూనే వున్నావు...."

"మీముందు నేనెంత బాస్!" అంటూ తను తెచ్చిన యువకుణ్ణి అతనికి చూపించి. మరో యువకునికై బయల్దేరాడు 84. బ్లాక్ బోర్డు పైన 84 ఎదురుగా 16 అంకె వేశాడు బాస్!

*　*　*

"ఇక్కడ ఆపు" అన్నాడు. 84. కారు ఆగింది. కారు దిగి. ఆ వీధి చివరి వరకూ మెల్లగా నడిచి. మలుపుతిరిగి నాక పసిగందుకున్నాడు 84. మూడు నిముషాలలో పోలీస్ స్టేషన్ చేరుకున్నాడు. ఇన్‌స్పెక్టరు చెవిలో ఏదో చెప్పాడు. కొద్ది సేపట్లో మూడు వ్యానులు. రెండు జీపులు నిండుగా బయల్దేరాయి.

*　*　*

"84 ! ఇలా చేస్తావనుకోలేదు...." సంకెళ్ళతో వ్యాన్ ఎక్కుతూ అన్నాడు బాస్. "మిస్టర్ 84! మెనీ మెనీ థాంక్స్! మొదట్లో బంధించినా ఇప్పుడు విడుదల

చేయించావ్ " ప్రకాష్ 84 దగ్గరకొచ్చాడు.

"నో మెన్షన్" అంటూ ముసుగుతీశాడు 84.

"హాయ్ కిరణ్, నువ్వా? నువ్వేనా 84?"

"మిమ్మల్ని విడిపించడానికి వచ్చిన 84ను నేనే. మిమ్మల్ని బంధించి తెచ్చిన 84 పోలీస్ స్టేషన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. పదహారవ శాల్తీని మోసుకొస్తున్నప్పుడు దారికాచి దెబ్బకొట్టి. అతని వేషంలో నేనొచ్చాను. ఆ తరువాత కథ నీకు తెలిసిందేకదా!"

*　　*　　*

ఆచారి సందేహాలను కిరణ్ తీరుస్తున్నాడు తీరిగ్గా—

"ఇంతమందిని రక్తాక్షులుగా తయారుచేసి వారి ద్వారా ఇంతమంది నిరుద్యోగుల్ని ఎందుకు చేరవేసినట్లు?"

"చచ్చు ప్రశ్న .. బందిపోట్లుగా చేయవచ్చు. అలజడులెన్నో సృష్టించవచ్చు. ఇంకెన్నో వెధవపనులు చేయవచ్చు."

"మరి స్త్రీల నెందుకు చేరవేసినట్లు?"

"మరీచచ్చు ప్రశ్న..దొంగల ముఠా



ఎమ్వీయల్ రచించిన "కవన కదనం" పుస్తకాన్ని రావు గోపాలరావుకి అంకితమిచ్చిన సందర్భంగా తీసిన ఫొటో. ప్రక్కన ఉన్నవారు డాక్టర్ సి. నారాయణరెడ్డి, ఎమ్వీయల్

అన్నాకి ఆడోళ్ళడాన్స్‌లు లేకపోతేఎట్లా?"

"ఇంత పెద్దప్లాన్ వేసినవాడు ఇలా దొరికిపోయాడేం?"

"మంచి ప్రశ్న—దీనికి సమాధానం మన రక్తాక్షి-84-1వాడి కారణంగానే ఈ కథ ఇంతవరకు వచ్చింది!"





